# ఎపిపిఎస్‌సి గ్రూప్-4, పేపర్-2
# సెక్రటేరియల్ ఎబిలిటీస్ - 1987

**సూచన :** ఈ చిత్రములో మూడు వృత్తములున్నవి. అవి భారతీయులు, రాజకీయవేత్తలు మరియు వైజ్ఞానికులను సూచించుచున్నవి. ఈ చిత్రమును పరిశీలించి యీ ప్రశ్నలకు సమాధానములిమ్ము.




1. వైజ్ఞానికులైన రాజకీయవేత్తలు , కానీ భారతీయులు కారు.
   1. b  2. d  3. f  4. e
2. రాజకీయవేత్తలైన భారతీయులు,కాని వైజ్ఞానికులు కానివారు.
   1. g  2. d  3. b  4. c
3. భారతీయ వైజ్ఞానికులు, వారు రాజకీయవేత్తలు కూడ
   1. c  2. a  3. e  4. b

**సూచన :** ఈ దిగువున ఇవ్వబడిన మూడు ప్రశ్నలలో ప్రతిదానికి నాలుగు పదములు సూచింపబడినవి. ఈ నాల్గింటిలో 3 పదములు మాత్రము ఒక విధముగా పోలికలు సమానంగా కల్గివుండి, ఒక పదము మాత్రము భిన్నముగా కనబడును. అట్లు భిన్నముగా లేక వేరుగా కనబడు పదము యొక్క ప్రశ్న సంఖ్యను మీ సమాధాన పత్రములో వ్రాయుము

4. 1) RSRT  2) EFEG  3) GHGI  4) OPQO
5. 1) AZBZ  2) CXDW  3) EVFU  4) GTHS
6. 1) నెమలి  2) కోబ్రా  3) ఏనుగు  4) కంగారు

ఈ దిగువ నీయబడిన రెండు ప్రశ్నలలో ప్రతి ప్రశ్నలో మూడు పదములున్నవి. ఈ మూడు పదములకు ఉమ్మడి లక్షణాలు గల పదమును తెలుసుకొని సమాధాన పత్రములో దాని సంఖ్యను సూచింపుము.

7. జనవరి, జూన్,జులై
   1) వర్షాలు  2) వేసవి  3) మాసములు  4) పర్వదినాలు
8. బొంబాయి, మద్రాసు, విశాఖపట్టణము
   1. రాజధాని  2. రేవు  3. భాష  4. రాష్ట్రము
9. ఒకే ఘనపుటాకారము యొక్క మూడు దిశలలో చిత్రములు ఇవ్వబడినవి.




చుక్కకు ఎదురుగ తలముపై ఏమి గుర్తు ఉన్నది ?
   1. అడ్డ గుర్తు 2. త్రిభుజము 3. చతురస్రము 4. నక్షత్రము
10. ఈ క్రింది ప్రశ్న గుర్తుగల స్థలములోని ఏ చిత్రమును వ్రాయవచ్చును?




( 1 )  ( 2 )  ( 3 )  ( 4 )

ఇచ్చుట కొన్ని వచనాలు(statements) ఇవ్వబడినవి. వానిని చదివి 11,12 ప్రశ్నలకు సమాధానములు సూచింపుము.

**వచనాలు:**

1) A,B మరియు C లు తెలివిగలవారు.
2) A,D మరియుEలు శ్రమజీవులు.
3) D,C మరియుEలు నిజాయితీపరులు.
4) A,B మరియుE లు సుఖజీవులు.

11. శ్రమజీవులు కాని వారు మరియు సుఖజీవులు కాని వారు ఎవరు?
    1. A  2. B  3. C  4. D
12. శ్రమజీవులు కాని వారు మరియు నిజాయితీపరులు కాని వారు ఎవరు?
    1. A  2. B  3. C  4. D

దిగువన ఇవ్వబడిన ప్రశ్నలలో ఒక ఖాళీ స్థలమును పూరింపవలసి యున్నది. అందుకుగాను కొన్ని పదములు కూడా ఇవ్వబడినవి. ప్రశ్నలో గల 4 పదములలో మొదటి రెండవ దానికి గల అనుపాత సంబంధమే మూడవ నాల్గవ పదములకు ఉండవలెను.

13. 2 : 9 :: 6 : ......... ?
    1. 14  2. 25  3. 36  4. 49
14. EFG : HU : : MNO : ........ ?
    1. STV  2. PGR  3. CDE  4. XYZ
15. ఒకడు లక్ష్యమును సాధించుటలో గెలిచిన ప్రతిసారి ఒక రూపాయిని సంపాదించును. ఓడినచో ఒక రూపాయి పోగొట్టుకొనును. మొత్తము ఒక వంద(100) సార్లు ప్రయత్నములకు అవకాశము ఇవ్వబడును. అతడు మొత్తము రూ.36 సంపాదించినచో అతడు గెలిచినది ఎన్ని సార్లు?
    1. 7  2. 84  3. 68  4. ఏదియుకాదు
16. విద్యార్థి ఒక సంఖ్యను 2 తో భాగించి, 3 తీసివేయవలసియుండగా అతడు పొరపాటున ఆ సంఖ్యను 3 చే భాగించి,2 తీసివేయగా చివరన అతినికి 14 జవాబు లభించినది. అయినచో అసలు సంఖ్య ఎంత కనుగొనుము ?

1.48 2.64 3.12 4.96

17. ఒక వస్తువు అమ్మిన ధర, కొన్న ధర కన్నా ఎంత ఎక్కువో, అంతే దాని కొన్న ధర అయినచో లాభించునది....

1. 50%నష్టము 2. 100% లాభము

3. 100%నష్టము 4. 50% లాభము

18. A అను క్లర్కు 10 నిమిషములలో 500 పదములను టైపు చేయగల్గును, B అనే క్లర్కు 15 నిమిషములలో 600 పదములను టైపు చేయగల్గును. వారు ఇరువురును కలిసి 3600 పదములను ఎన్ని నిమిషములలో టైపు చేయగలరు?

1. 50 2.60 3.35 4.40

19. రమేశ్ అగష్టు12 తేదీన జన్మించెను. మోహన్ రమేశ్ కంటే 11 రోజులు చిన్నవాడు. ఈ సంవత్సరమున మన దేశ స్వాతంత్ర్యదినోత్సవం సోమవారమున జరిగినది. ఐతే ఈ సంవత్సరం మోహన్ పుట్టిన తేది ఏ వారము అగును ?

1. సోమవారము 2. ఆదివారము

3. మంగళవారము 4. బుధవారము

20. 5 బస్తాలు A,B,C,Dమరియు E అనువాటిని ఒకదానిపై మరియొకటి వుంచిరి. A,B పై ఉన్నది. C,D పై ఉన్నది. కాని E కు క్రిందగా D,A కు పైగా ఉన్నచో మధ్యనయున్న బస్తా ఏది ?

1.A 2. B 3.C 4. D

**సూచన: 21 నుండి 40 ప్రశ్నలకు 4 జవాబుల్విబడినవి. అందులో ఒక్కటి మాత్రమే తార్కికంగా జవాబు అవుతుంది. దానికి కనుగొని ఆ జవాబును సూచించు సంఖ్యను మీ సమాధాన పత్రములో గుర్తించుము.**

21. ఒక గడియారమును అద్దములో చూడగా తొమ్మిదికి పావు గంట తక్కువ సమయమును సూచించెను. అప్పటి అసలు సమయమెంత?

1.9.15 2.3.15 3.3.45 4. ఏదియునుకాదు

22. కాలి నడకవారు ఎప్పుడును రోడ్డు ఎడమ వైపున నడవవలెను. ఎందుకనగా.

1. కుడి భాగములో ముందు నుండి వచ్చుచున్న ట్రాఫిక్ ఉండును.

2. ట్రాఫిక్ నిబంధనలను పాటించనిచో పోలీసువారు శిక్షింతురు.

3. కుడి భాగము వాహనములకై కేటాయింపబడినది.

4. ఇది ప్రభుత్వము యొక్క నింబధంన దానిని అందరు పాటించవలెను.

23. ఈ క్రింది వానిలో ఏది ఒకే జాతికి చెందినది కాదు ?

1. నల్లనిది 2. పసుపు పచ్చనిది

3. పచ్చనిది 4. రంగు

24. పెద్ద కంపెనీలు గణనముల కొరకు కంప్యూటర్లు వాడెదురు ఎందుకనగా

1. పెద్ద కంపెనీల మాత్రమే ఈ యంత్రముల ఖర్చు భరించగలవు.

2. పెద్ద కంపెనీల మాత్రమే ఈ యంత్రములను నడిపే వారిని పనిలో నియమింపగలరు.

3. ఇది గర్వ కారణము

4. గణనముల చాలా కొద్ది తప్పులతో చేయవచ్చును.

25. ఒక నెలలో 7వ తేది ఆదివారము కంటే రెండు రోజులు ముందు వచ్చిన, 27వ తేది తరువాత ఏ దినము వచ్చును.

1. శుక్రవారము 2. శనివారము

3. గురువారము 4. సోమవారము

26. ఒక వస్త్రము ఎండుటకు 30 నిమిషములు పట్టును. 4 వస్త్రములు ప్రక్క ప్రక్కన ఎండవేసిన ఎండుటకు ఎంత సమయము పట్టును?

1. అర గంట 2. ఒక గంట

3. రెండు గంటలు 4. ఒక గంటన్నర

27. స్ప్రింగు త్రాసులో ఏది ఎక్కువ బరువును సూచించును? ఒక కిలోగ్రాము దూది. ఒక కిలోగ్రాము బియ్యము.

1. దూది 2. బియ్యము 3. ఏదియునుకాదు 4. తెలియదు

28. ఒక భవనముకు తప్పని సరి అయినవి

1. కుర్చీ, బల్లలు 2. గోడలు

3. ఇంటిలో ఉండువారు 4. కిటికీలు

29. మోహన్ ప్రయాణించుచున్న బస్సుకు నిప్పంటుకొన్నచో అతడు చేయవలసినది ఏది?

1.బయటకు గంతు వేసి " అగ్ని, అగ్ని" అని అరువవలెను.

2. "అగ్ని అగ్ని" అని అరచి ప్రయాణీకులు బయటకు వెళ్ళుటకు సహాయపడవలెను.

3. చిన్న పిల్లలు మరియు స్త్రీలను ముందు దింపి అగ్ని ఆర్పుటకు సహాయపడవలెను.

4. నీళ్ళు కొరకు పరుగెత్తవలెను.

30. మీ వయస్సెంత అని గోపాల్ తన తండ్రి నడుగగా, 'నీ వయస్సు పుట్టినప్పటి నా వయస్సునకు సమానమని చెప్పెను. తండ్రి ప్రసుత్త వయస్సు 42 సంవత్సరములైన, మూడు సంవత్సరములు తరువాత గోపాల్ వయస్సు ఎంత ఉండును.

1. 21 2. 24 3. 18 4. 15

31. సతీశ్ సుభాష్ కంటే చిన్నవాడు. కిరణ్ సతీశ్ కంటే చిన్నవాడు ఐన

1. సుభాష్ కిరణ్ కంటే పెద్దవాడు.

2. కిరణ్ సుభాస్ కంటే పెద్దవాడు.

3. సుభాస్ మరియు కిరణ్‌లు సమానులు

4. ఏదియును కాదు.

32. పరీక్షలో తరగతిలోని అందరు విద్యార్థులు ఉత్తీర్ణులైరి. సోహన్ ఆ క్లాసువాడు కావున...

1. సోహన్ ఉత్తీర్ణుడు కాలేదు 2. సోహన్ ఉత్తీర్ణుడైనాడు.

3. ఏదియును నిశ్చితముగా చెప్పలేము

4. ఏదియును కాదు.

33. మానవుడు తన కొడుకు కంటే ఎప్పటికిని....

1. పొడవైన వాడు 2. బుద్ధిమంతుడు

3. నల్లనివాడు 4. పెద్దవాడు

34. భార్యకు తప్పనిసరిగా ....ఉండును.

1.పిల్లలు 2. భర్త 3. ఇల్లు 4. ప్రేమ

35. ఒక ఆఫీసులో జేమ్సు, సోహన్ కంటే పెద్ద హోదా కలవాడు మరియు రాహుల్, సోహన్ కంటే చిన్న హోదావాడు. అందరి కంటే చిన్న హోదావాడెవడు?

1. సోహన్ 2. రాహుల్

3.జేమ్స్ 4.సోహన్,రాముల్

36. తరుణ్ A నుండి 5 కి.మీ. తూర్పు వైపునకు వెళ్ళి ఎడమ వైపునకు తిరిగి 4.కి.మీ. ఉత్తరము వైపు నడిచి మరల ఎడమ వైపునకు తిరిగి 3 కి.మీ. నడిచిన, తరుణ్ ఇప్పుడు ఏ దిశలో పోవుచున్నాడు.

1.ఉత్తరము 2. తూర్పు 3. దక్షిణము 4. పడమర

37. ఈ క్రింది వానిలో ఏది జాతి కంటే భిన్నమైనది ?

1. నీరు 2. పాలు 3. బీరు 4. పండ్లు

38. ఒక తరగతిలో మోహన్ సైమన్ కంటే ఎక్కువ మార్కులు వచ్చెను. అందరి కంటే తక్కువ మార్కు లెవరికి వచ్చెను?

1. హరి 2. సైమన్ 3. మోహన్ 4. సైమన్,హరి

39. భిక్షకులకు దానము ఇవ్వగూడదు. ఎందుకనగా...

1. అది చాల చెడ్డ అలవాటు 2. ఇది చట్టరీత్యా నిషిద్ధము

3. భిక్షకులను ఏదైన పని చేయాలని ప్రోత్సహించువలెను.

4. చాలా మంది భిక్షకులకు చెడు పనులు చేయుదురు.

40. ఆవు ఈ క్రిందివానిలో ఏది కల్గి ఉండకపోవచ్చును.

1.గుండె 2. కొమ్ము 3. దూడ 4. తోక

**1. కింది గద్యభాగం చదివి. క్రింది ప్రశ్నలకు వాటి క్రింద ఇచ్చిన మాటలలో సరియైన ఒక దానిని ఎంచుకొని దాని సంఖ్యను (1,2,3 లేక4) మీ సమాధాన పత్రికలో గుర్తించండి.**

యువతరం సహజంగా ఆవేశాలకు, ఉత్సాహానికి ప్రతిరూపం. ఉడుకు రక్తం పొంగుతున్న యువతరం సాధించలేని కార్యం ఉండబోదు. కాని ప్రకృతి సహజమైన ఆవేశాన్ని ఒకింత అరికట్టి సవ్యమైన మార్గంలోకి మరలిస్తే యువతరం చైతన్య స్రవంతియై పురోగామియై సాగుతుంది. ఏదేశమైనా ముఖ్యంగా ఎదుర్కొనేది ఆర్థిక సమస్య. ఈ సమస్య మిగిలిన సమస్యల కన్నా బలీయమైనది. యువతరాన్ని అడుగడుగునా నిరుత్సాహ పెట్టేది. విద్యావంతులైన యువకులు తమ సామర్థ్యాన్ని దేశాభివృద్ధికి అనుగుణంగా ఉపయోగిస్తూ సమస్య కొంతవరకు పరిష్కృతమౌతుంది. ఒక సమాజం పురోగమించాలంటే యువతరం తమ వ్యక్తిగత సమస్యలను పక్కకు పెట్టి సమాజం కోసం పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వ్యక్తి వ్యక్తిగానే కాక సమాజంలో ఒక భాగంగా, ఒక సామూహిక శక్తిగా వ్యవహరించిననాడు ఈ సమస్య దేశాన్ని అంతగా బాధించదు. భారతదేశం అర్థిక సమస్యను ఎదుర్కోవడం కేవలం వనరుల లేమివల్ల కాదు. మనకు లభించిన వనరులను సద్వినియోగ పరచుకోవడానికి తగినంత కృషి జరగడం లేదు. యువతరం ముఖ్యంగా సాంకేతిక విద్యల్లో ప్రావీణ్యం సంపాదించిన యువత, తమ విద్యను దేశం కోసం ఉపయోగించడం అవశ్యకం. తమ విద్యకు, సమర్థతకు తగిన గుర్తింపు కలగటం లేదన్న అసంతృప్తి యువతరం విదేశాలకు వలస పోవడానికి దోహదం చేస్తున్నది. ఈ అసంతృప్తి ప్రబలినప్పుడు అరాజకమైన సమ్మెలకు దారి తీసి దేశ శాంతిని భంగపరుస్తుంది.

41. ప్రతి దేశాన్ని ఎదుర్కొనే సమస్యలో ముఖ్యమైనది ఏది ?

1. ఆహార సమస్య 2. సాంఘిక సమస్య

3. ఆర్థిక సమస్య 4.కాలుష్య సమస్య

42. ప్రతి మనిషి ఏ విధంగా భావించాలి ?

1. స్వతంత్ర వ్యక్తిగా 2. సమాజంలోని ఒక అంగంగా

3. స్వతంత్ర శక్తిగా 4. బలమైన వ్యక్తిగా

43. యువకులు విదేశాలకు వలన పోవటానికి కారణం ఏది ?

1. ధన సంపాదన 2. విజ్ఞాన సముపార్జన

3. తగిన గుర్తింపు లేకపోవుట 4. కీర్తి కాంక్ష

44. యువకుల్లో సాధారణగా అధికంగా ఉండే గుణం ఏది ?

1.విజ్ఞానం 2. కోపం

3. బాధ 4. ఉత్సాహం

45. సాంకేతిక శాస్త్రాల్లో తాము సంపాదించిన విజ్ఞానాన్ని యువకులు దేని కోసం వినియోగించాలి ?

1. ముందు తరం కోసం 2. తమ అభివృద్ధి కోసం

3. దేశం కోసం 4. రాష్ట్రం కోసం

46. సాధించలేని కార్యమంటూ ఎవరికి ఉండదు ?

1. కష్టజీవులు 2. యువకులు

3. విద్యావంతులకు 4. ఉత్సాహవంతులకు

47. యువకులు సమాజాభివృద్ధి కోసం వేటిని లక్ష్య పెట్టరాదు.

1. సొంత సమస్యలను 2. ఆర్థిక సమస్యలను

3. సాంఘిక సమస్యలను 4. ప్రపంచ సమస్యలను

48. యువకుల్లో అసంతృప్తి ఎక్కువైతే కలిగేది ఏమిటి ?

1. రక్తపాతం 2. అసమర్థత

3. అశాంతి 4. నిరుద్యోగం

49. యువకులు ఆర్థికంగా ఇబ్బందులకు గురికావటానికి కారణం ఏమిటి?

1. దేశాభివృద్ధికి 2.జ్ఞానాభివృద్ధికి

3.ధన సంపాదనకు 4.రాష్ట్రాభివృద్ధికి

50. భారతదేశం ఆర్థికంగా ఇబ్బందులకు గురికావటానికి కారణం ఏమిటి ?

1.వనరులు లేకపోవటం 2. సాంకేతిక విజ్ఞాన లోపం

3.వనరులను ఉపయోగించుకోలేకపోవడం

4. సోమరితనం.

**2. క్రింది గద్య భాగాన్ని చదివి దాని తరువాత ఇచ్చిన వాక్యాల్లో ఖాళీ ఉన్న భాగాలకు, క్రింది ఇచ్చిన పదాల నుండి తగిన దానిని ఎన్నుకొని దాని సంఖ్యను మీ సమాధానము పత్రంలో గుర్తించండి.**

దేవాలయాలు పురాతన సంస్కృతికి నిలయాలు, ప్రాచీనులు భగవంతుడిచ్చిన కళా ప్రతిభలను దేవాలయాలలో ప్రదర్శించి తరించి శాశ్వత కీర్తిని సంపాదించుకున్నారు. ప్రాయికంగా జనులు నిరక్షరాస్యులుగా ఉన్నా వారి జీవిత సాఫల్యానికి కావలసిన చతుర్విధ పురుషార్థాలకు సంబంధించిన జ్ఞానాన్ని ఆ దేవాలయాలే ప్రసాదిస్తూ ఉండేవి. నృత్యం, సంగీతం,శిల్పం వంటి కళలకు దేవాలయాలే పట్టుగొమ్మలై విలసిల్లినవి. ఆనాటి భారతీయుల సర్వస్వం దేవాలయాలే వాటిని రక్షించుకోవడమే తమ సంస్కృతినీ, తమ వ్యక్తిత్వాన్నీ రక్షించుకోవడమని విశ్వసించే వాళ్లు, తమ ప్రాణాలకన్నా అధికమైన ధర్మంపై కత్తిగట్టి దక్షిణాపథంపై దండెత్తి వచ్చిన ఇస్లాం శక్తికి ఎదురొడ్డి నిలిచిన విజయ నగరాధీశులకు అంగ బలాన్ని, అర్థ బలాన్ని ఇచ్చింది హంపీ విరూపాక్ష స్వామి దేవాలయ భాండాగారమే. లోకహితం కోసం ఎన్నో ధర్మకార్యాలు చేయాలనేది ఆనాటి శ్రీమంతుల ఆదర్శం. మహారాజులు మొదలైన వాళ్ళు శత్రువులను జయించిన తరువాతనూ, కొన్ని పవిత్ర సందర్భాలలోనూ దేవాలయాలను కట్టించేవారు, దేవతారాధనకు భంగం కలిగించిన వాళ్లు ధర్మచ్యుతులౌతారని శాసనాల్లో వ్రాయించినారు. ఈ దేవాలయాలు పవిత్ర నదీ తీరాలలోనూ, మహోన్నత గిరి శిఖరాలపైనా, సాగర తీరాలలోనూ ఎక్కువగా వెలిసాయి. వేదర్షులకు ప్రకృతే దేవాలయం.

51. శిల్పం, సంగీతం మొదలైన వాటిని ... అని అంటారు.
    1. విద్యలు 2. వాఙ్మయం 3. కళలు 4.విజ్ఞానం
52. మహమ్మదీయులను ఎదిరించిన హిందూ చక్రవర్తులు
    1.పల్లవులు 2. విజయనగర రాజులు
    3.శాతవాహనులు 4. శకులు
53. దేవాలయాలు ఎక్కువగా ... వెలిసినాయి
    1. నగరాల్లో 2. అరణ్యాలలో
    3. కొండలమీద 4. గ్రామాలలో
54. వేదర్షులు.... దేవాలయాలను కట్టించేవాళ్ళు
    1. అరణ్యాలను 2. పర్వతాలను
    3. ప్రకృతిని 4. ఆశ్రమాలను
55. రాజులు....దేవాలయాలను కట్టించేవాళ్ళు
    1. సంతానం కలిగినపుడు
    2.శత్రువులను జయించినప్పుడు
    3. శత్రువులు దండెత్తినప్పుడు
    4. శత్రువులపై దండెత్తినప్పుడు
56. దేవాలయాలు ..... ఆటపట్టుగా విలసిల్లినవి.
    1. సంపదలకు 2. విలాసాలకు
    3. కళలకు 4. వైరాగ్యానికి
57. భారతీయులు.... తమ ప్రాణం కన్నా గొప్పగా భావిస్తారు
    1. ధనాన్ని 2. ధర్మాన్ని
    3. సంస్కృతిని 4. మతాన్ని
58. దేవాలయాలను రక్షించుకోవడాన్ని... రక్షించుకోవడంగా భావించేవాళ్లు
    1. సంస్కృతిని 2. ఆచారాలను
    3. విశ్వాసాలను 4. మతాన్ని
59. జీవితం సఫలం కావడానికి కావలసినవి...
    1. పురుషార్థాలు 2. సుఖాలు
    3. దేవాలయాలు 4. ధర్మకార్యాలు
60. దేవతారాధనకు భంగం కలిగించిన వాళ్ళు...
    1. చనిపోతారు 2. ధర్మచ్యుతులవుతారు.
    3. పాపం పొందుతారు 4. నరకం అనుభవిస్తారు.

**క్రింది ప్రశ్నలు ఒక్కొక్కటి నాలుగేసి వాక్యాలతో ఉన్నాయి. ఇచ్చిన క్రమంలో ఆ వాక్యాల మధ్య అన్వయంగాని, సంబంధం గాని లేదు. కాని వాటిని ఒక క్రమంతో పెట్టినప్పుడు అంతా సరిగా వుంటుంది. సంఖ్యాక్రమం పరిశీలించి ఈ వాక్యాలను క్రింద సమాధానంగా ఇచ్చిన ఏ క్రమంలో పెడితే అర్థం, అన్వయం సరిగ్గా ఉంటాయో కనుగొని సమాధాన వత్రంలో దానిని సూచించే సంఖ్యను (1,2,3, లేక 4) గుర్తించండి.**

61. 1. మొట్టమొదట 'తేజ్' అనే పత్రికలో చేరినాడు.
    2.ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడై పత్రికా రచయితగా జీవితాన్ని ప్రారంభించినాడు.
    3. షోయబుల్లా ఖాన్ 1920 సంవత్సరం అక్టోబర్ 12 వ తేదీన జన్మించినాడు.
    4. "తేజ్" ఘాటైన వ్యాసాలు వ్రాసేవాడు.
    1. 2,1,3,4 2. 3,2,1,4
    3. 1,2,3,4 4. 4,1,2,3
62. 1. అట్టివాళ్లనే మనం మహాత్ములని అంటారు.
    2. ఇతరులకు నీతులు బోధించడం సులభం.
    3. కాని స్వయంగా ఆచరించడం కష్టం .
    4. ఆచరించి చూపేవాళ్ళు అరుదుగా వుంటారు.
    1. 3,4,2,1 2. 1,4,2,3
    3. 1,3,2,4 4. 2,3,4,1
63. 1. ఈ రోజు భక్తులు అశేషంగా ఈ క్షేత్రాలకు వెళ్తారు.
    2. వీటిలో ఆహోబిలం, సింహాచలం, యాదగిరి, మంగళగిరి మొదలైన క్షేత్రాలు బాగా ప్రసిద్ధి చెందినవి.
    3. నృసింహ జయంతినాడు ఈ క్షేత్రాలలో ఉత్సవాలు గొప్పగా జరుగుతాయి.
    4. ఆంధ్రప్రదేశ్‌లో నృసింహ క్షేత్రాలు ఎన్నో వున్నాయి.
    1. 2,3,4,1 2. 4,2,3,1
    3. 1,3,2,4 4. 3,1,4,2
64. 1. కొమరవెల్లి జనగామ తాలూకాలోని గ్రామం.
    2. మల్లికార్జున స్వామి ఆ గుడిలోని దేవుడు.
    3. ఇది జనగామకు 28 మైళ్ల దూరంలో వున్నది.
    4. ఇక్కడ గుడి గుట్టపై గల గుహలలో వున్నది.
    1. 4,3,2,1 2. 3,1,4,2
    3. 2,4,3,1 4. 1,3,4,2

65. 1. కనుక విద్యలో ఏకాగ్రత లభిస్తుంది.
2. ఈ దిశలో బుద్ధి చాలా సూక్ష్మంగా వుంటుంది.
3. అట్టివాడు విద్యార్థి దశలో విద్యను చక్కగా సాగుతుంది.
4. విద్యార్థి అనగా విద్యను కోరేవాడు.

| | |
|---|---|
| 1. 3,2,1,4 | 2. 1,4,2,3 |
| 3. 4,3,2,1 | 4. 2,1,4,3 |

66. 1. అవి అనుభవజ్ఞులకు కూడా ఆందోళన కలిగిస్తాయి.
2. అప్పుడే వారి విద్య చక్కగా సాగుతుంది.
3. కనుక విద్యార్థులు రాజకీయాలకు దూరంగా వుండాలి.
4. రాజకీయాలు చిక్కలతో కూడినవి.

| | |
|---|---|
| 1. 3,2,1,4 | 2. 4,1,3,2 |
| 3. 1,2,3,4 | 4. 4,3,2,1 |

67. 1. కాని ఉద్యోగాల సంఖ్య తక్కువ.
2. ఉద్యోగం కావలసినవాళ్ల సంఖ్య ఎక్కువ.
3. ఉద్యోగాలు రానివాళ్లు సొంతకాళ్ల మీద బ్రతకడానికి ప్రయత్నించాలి.
4. కనుక ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి సమర్థులను ఎన్నిక చేస్తుంది.

| | |
|---|---|
| 1. 2,1,4,3 | 2. 4,1,3,2 |
| 3. 1,4,2,3 | 4. 3,1,4,2 |

68. 1. హృదయానందం కలిగించే వాటిని లలితకళలని అంటారు.
2. కళలంటే విద్యలు.
3. ఇవి అరవై నాలుగని మన పూర్వులు చెప్పినారు.
4. ఇవి మానవునికి సహజంగా వస్తాయని అంటారు.

| | |
|---|---|
| 1. 4,3,1,2 | 2. 2,3,1,4 |
| 3. 2,3,4,1 | 4. 1,3,2,4 |

69. 1. మన దేశం వ్యావసాయిక దేశం.
2. కనుక వారు ఏదైనా కుటీర పరిశ్రమ చేపడితే బాగుంటుంది.
3. సంవత్సరం పొడవునా రైతులకు పని వుండదు.
4. తీరిక సమయాల్లో పనిలేక వారు బాధపడుతుంటారు.

| | |
|---|---|
| 1. 1,3,2,4 | 2. 1,3,4,2 |
| 3. 3,4,1,2 | 4. 4,3,1,2 |

70. 1. సెలవుల్లో విద్యార్థులు ఏదో ఒక సమాజ కార్యాన్ని నిర్వర్తించడం ఈ పథకం లక్ష్యం.
2. అందుకోసమే ప్రతి కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రవేశ పెట్టబడింది.
3.నేటి విద్యార్థులే రేపటి పౌరులు.
4.వారి శక్తి సామర్థ్యాలు సమాజానికి ఉపయోగపడాలి.

| | |
|---|---|
| 1. 1,2,3,4 | 2. 3,4,2,1 |
| 3. 3,4,1,2 | 4. 4,3,1,2 |

71. 1.భారతీయ భాషలన్నీ ఈ విజ్ఞానం వల్ల అంతో ఇంతో లాభపడ్డవే.
2. సంస్కృతం అతి ప్రాచీన భాష
3. ఎంతో విజ్ఞాన సంపద వున్న భాష కూడా.
4. ఈ భాషను వ్యాప్తి చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది.

| | |
|---|---|
| 1. 2,3,4,1 | 2. 2,4,3,1 |
| 3. 3,2,1,4 | 4. 2,3,1,4 |

72. 1. ధనం వల్ల సుఖం కలుగుతుంది.
2. వినయం వల్ల పాత్రత లభిస్తుంది.
3.విద్య వల్ల వినయం ఏర్పడుతుంది.
4. పాత్రత వల్ల ధనం చేకూరుతుంది.

| | |
|---|---|
| 1. 3,1,2,4 | 2. 1,2,4,3 |
| 3. 1,2,3,4 | 4. 3,2,4,1 |

73. 1. నిరుద్యోగ సమస్య నిరక్షరాస్యుల వల్ల ఏర్పడింది కాదు.
2. విద్యావంతులు గుమస్తా పని చేయడానికే కుతూహల పడుతున్నారు.
3. వారు చదివిన చదువు అందుకే ఉపయోగిస్తుంది.
4. విద్యావంతుల విషయంలోనే ఇది సమస్యగా పరిణమించింది.

| | |
|---|---|
| 1. 4,3,2,1 | 2. 2,1,4,3 |
| 3. 1,4,2,3 | 4. 1,4,3,2 |

74. 1.తమ పని వదులకొని ఐనా ఇతరులకు సహాయపడే వాళ్లు ఉత్తములు
2.తమ పని మాత్రమే చేసుకొనేవాళ్లు అధములు.
3. ఇతరుల పనులను చెడగొట్టి తమ పనులు చేసుకొనేవాళ్లు రాక్షసులు
4. తమ పనులు చేసుకుంటూ ఇతరులకు కూడా సహాయపడే వాళ్లు మధ్యములు.

| | |
|---|---|
| 1. 3,2,4,1 | 2. 1,4,2,3 |
| 3. 1,2,4,3 | 4. 1,4,3,2 |

75. 1. మనం తప్పులు చేస్తూనే వుంటాం.
2. తప్పులు చేయడం మానవ స్వభావం కదా.
3. ఐనా వాటికి ఒక పరిమితి వుంటుంది.
4. తప్పు చేసినప్పుడు పశ్చాత్తాప పడడం ఉత్తమ లక్షణం

| | |
|---|---|
| 1. 4,1,2,3 | 2. 1,2,4,3 |
| 3. 2,1,3,4 | 4. 1,2,3,4 |

76. 1. ఈనాటి విద్యావకాశాలను కొద్దిమంది మాత్రమే వినియోగించుకుంటున్నారు.
2. ప్రభుత్వం అందరికీ విద్యావకాశాలు అందేట్లుగా చూడాలి.
3. దేశం తప్పక పురోగతిని సాధిస్తుంది.
4. మన దేశంలో చాలా మంది బీదతనంలో వుండడమే దీనికి కారణం.

| | |
|---|---|
| 1. 1,2,3,4 | 2. 1,4,3,2 |
| 3. 1,4,2,3 | 4. 2,3,1,4 |

77. 1. రామదాసు ప్రభుత్వపు డబ్బుతో భద్రాచల దేవాలయాన్ని బాగు చేయించాడు.
2. రామదాసు పూర్తి పేరు కంచెర్ల గొప్పన్న.
3. ఇతడు రామభక్తి పరాయణుడు.
4. తానీషా ఆయనను పన్నెండేళ్ళు చెరసాలలో బంధించినాడు.

1. 1,4,2,3 2. 2,3,1,4

3. 2,3,4,1 4. 1,3,2,4

78. 1. చాలా మంది విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటారు.
2. అందరికీ ఆ అదృష్టం వుండదు.
3. కొందరు జన జీవితాల్లో చదువు నేర్చుకుంటారు.
4. వాళ్ల అనుభవాలే వాళ్ల పాఠ్య గ్రంథాలు.

1. 3,4,1,2 2. 1,2,3,4
3. 2,1,3,4 4. 1,3,2,4

79. 1.బాల్ పెన్నుల వాడకం ఎక్కువయింది.
2.ఇటీవలి కాలంలో సిరా పెన్నుల వాడకం తగ్గిపోయింది.
3. బాల్ పెన్నుల్లో కూడ సిరా వుంటుంది.
4. ఐతే ఈ సిరా మామూలు సిరా కంటే విలక్షణమైంది.

1. 3,4,1,2 2. 2,1,4,3
3. 2,1,3,4 4. 3,4,2,1

80. 100903+100003+100004 = ?
1. 100911 2. 300912
3. 300910 4. 100913

81. 140లో 20% ఎంత ?
1. 28 2. 7 3. 10 4. 14

82. 987 – 876 +765 –654 + 543 =
1. 765 2.654 3. 444 4. 111

83. 1 + 2 + 3 + …….. + 40 =
1. 720 2. 620 3. 820 4. 920

84. 9/6 × 40/80 × 6/3 ÷ 3/4 =
1. 2 2. 3 3. 4 4. 1

85. 20/3 – 50 / 6 + 35/3 =
1. 20/3 2. 30 3. 50/3 4. 35/2

86. 7/3 – 3/7 + 5/9 × 8/7 ÷ 4/3 =
1. 5/21 2. 8/21 3. 50/21 4. 9/21

87. 100 : × = 47 : 94 అయిన × విలువ ?
1. 100 2. 200 3. 300 4. 400

88. $f(x) = x^2+x^{-2}$ అయిన f(2) =
1. 11/4 2. 17/4 3. 15/4 4. 13/4

89. ఒక సంఖ్య, దాని విలోమాల మొత్తం 5/2 అయిన ఆ సంఖ్య
1.5 2. 3 3. 1 4. 2

90. ఒక చతురస్రపు వైశాల్యము 441 చ.మీ. అయిన దాని భుజము
1. 21 మీ 2. 19మీ 3.22మీ 4. 23మీ

91. $4+\sqrt{5/4}-\sqrt{5}=$
1. $\frac{21-8\sqrt{5}}{11}$ 2. $\frac{21-\sqrt{5}}{11}$ 3. $\frac{21+8\sqrt{5}}{11}$ 4. $\frac{21+\sqrt{5}}{11}$

92. క్రింది శ్రేణిలో వచ్చు తరువాత సంఖ్య 1/2,3,1/4, 5,1/6,..
1. 9 2.1/7 3. 8 4.7

93. క్రింది శ్రేణిలో వచ్చు తరువాత సంఖ్య 1/2, 1/4,1/8, ….
1. 1/16 2. 1/35 3. 1/36 4. 1/64

94. A ఒక పనిని 4 రోజులలో చేయగలడు. అదే పనిని B, 12 రోజులలో చేయును. A,Bలు యిద్దరు కలసి ఆ పనిని చేయు రోజుల సంఖ్య
1. 16 2. 8 3. 3 4. 4

95. ఒక పుస్తకం, పట్టిక వెల రూ.210. దానిపై 10% కమిషను యిచ్చిన, ఆ పుస్తకం అమ్మకం ధర
1. రూ.200 2. రూ. 189 3.రూ.190 4. రూ.220

96. ఒక సంఖ్యలో 1/ 4 వంతు 25 అయిన ఆ సంఖ్యలో 10%
1. 20 2. 30 3. 40 4. 10

97. $(\sqrt{3}/2)^2 + x = 19/4$, × విలువ
1. 2 2. 19 3. 9 4. 4

98. 0, 3, 4, 13 ల సరాసరి
1. 4 2. 9 3. 5 4. 6

99. ఒక పుస్తకం ధర రూ.2 పెన్సిల్ ధర 50పైసలు, పుస్తక, పెన్సిల్ ధరల నిష్పత్తి
1. 4:1 2. 1:4 3. 1:25 4. 25:1

100.(1/2 +1/4) ×12 – (1/3 +1/6) ×8 = ?
1.4 2. 6 3. 5 4. 8

## జవాబులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1.4 | 2.3 | 3.1 | 4.4 | 5.1 | 6.2 | 7.3 | 8.2 | 9.4 | 10.1 |
| 11.3 | 12.2 | 13.4 | 14.2 | 15.3 | 16.1 | 17.2 | 18.4 | 19.1 | 20.4 |
| 21.2 | 22.1 | 23.4 | 24.1 | 25.3 | 26.1 | 27.3 | 28.2 | 29.2 | 30.2 |
| 31.1 | 32.2 | 33.4 | 34.2 | 35.2 | 36.4 | 37.4 | 38.1 | 39.3 | 40.3 |
| 41.3 | 42.2 | 43.3 | 44.2 | 45.3 | 46.1 | 47.1 | 48.3 | 49.2 | 50.3 |
| 51.3 | 52.2 | 53.3 | 54.3 | 55.2 | 56.3 | 57.2 | 58.1 | 59.1 | 60.1 |
| 61.2 | 62.4 | 63.2 | 64.4 | 65.3 | 66.3 | 67.1 | 68.2 | 69.2 | 70.2 |
| 71.4 | 72.4 | 73.4 | 74.3 | 75.2 | 76.2 | 77.4 | 78.2 | 79.2 | 80.3 |
| 81.2 | 82.1 | 83.3 | 84.1 | 85.4 | 86.3 | 87.2 | 88.2 | 89.4 | 90.1 |
| 91.1 | 92.4 | 93.1 | 94.3 | 95.2 | 96.4 | 97.4 | 98.3 | 99.1 | 100.3 |